ప్రజల మాట ప్రగతి బాట

మల్కాజిగిరి నియోజకవర్గం

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, అక్టోబర్ 27: అర్హులైన వారికి ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ ఫలాలను అందజేస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.వీఎస్ రాజు, సత్యనారాయణ, కృష్ణవేణి, నంది నిర్మల రెడ్డి, వీణ, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, సూర్యప్రకాశ్ రెడ్డి, జార్జి, సుభాశ్, మహేందర్ పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

ఉప్పల్, అక్టోబర్ 27 : ఉప్పల్ నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఉప్పల్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అభిషేక్ అగస్త్య తనిఖీ చేశారు. తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం కాప్రాసర్కిల్ పరిధిలోని కాప్రాసర్కిల్ కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి డివిజన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందారెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎంసీ షానవాజ్, సూపరెంటెండెంట్ నాగార్జున పాల్గొన్నారు.

## వేడినీళ్లు మీద పడి చిన్నారికి గాయాలు

మల్కాజిగిరి, అక్టోబర్ 27: ఇంట్లో జరిగిన ప్రమాదంలో చిన్నారికి గాయాలైన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బండ బస్తీలో నివసిస్తున్న కార్తీక్, శాలీని దంపతుల కుమారుడు ఆదిత్యా (ఒకటిన్నర సంవత్సరాలు). ఇంట్లో ప్రమాదవశాత్తు వేడి నీళ్లు మీద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే చికిత్స కోసం సికింద్రారాబాద్‌లోని గాంధీ దవఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి చిన్నారి చికిత్స కోసం తల్లిదండ్రులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## వాహనాల తనిఖీలో గంజాయి పట్టివేత

మల్కాజిగిరి, అక్టోబర్ 27: గంజాయి తరలిస్తున్న యువకుడిని అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ ఆఫీసర్ అరుణ్‌కుమార్ కథనం ప్రకారం.. మౌలాలిలో వాహనాలను తనిఖీ చేస్తుండగా అటుగా అనుమానాస్పదంగా నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని బ్యాగును తనిఖీ చేశారు. ఒడిశాకు చెందిన మహేందర్ సేథీ అక్కడి నుంచి 20 కిలోల గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ అమ్ముతున్నట్లు గుర్తించారు. తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పద బ్యాగు కనిపించడంతో దానిని ఓపెన్ చేశారు. అందులో రెండు కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని మల్కాజిగిరి పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ర్యాలీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్‌రెడ్డి, ఆయన పదివేల అనుచరులతో భారీ ర్యాలీగా తెలంగాణ భవన్‌కు బయలుదేరివెళ్లారు. –చర్లపల్లి, అక్టోబర్ 27



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో కాలనీలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



శివపురికాలనీలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- పలు కాలనీల్లో ఇంటింటికీ ప్రచారం

మల్కాజిగిరి, అక్టోబర్ 27: ప్రజల ఆరోగ్యం కోసం మల్కాజిగిరిలో వంద పడకల దవఖానను నిర్మిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మచ్చ బొల్లారం, మల్కాజిగిరి, అల్వాల్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లలోని బస్తీలు, కాలనీల్లో పాదయాత్ర చేసి మహారాష్ట్ర ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన తర్వాత మొదటగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ఐటీఐని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద కుంటుంబాలకు సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద కుటుంబాలకు రూ. 5లక్షల జీవిత బీమా, దివ్యాంగులకు రూ.6,016పింఛన్, వంట గ్యాస్ రూ.400లకే సరఫరా, సౌభాగ్యలక్ష్మి అర్హులైన పేద మహిళలకు నెలనెల రూ.3వేల జీవన భృతి, పేదలకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలు, స్వయం సహాయక మహిళా సంఘాలకు సొంత భవనాలు, మైనారిటీల సంక్షేమానికి రెసిడెన్షియల్ కాలేజీలను ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. ఇప్పటికే దళిత బంధు పథకంలో నియోజక వర్గంలోని 100మందికి ఒక్కొక్కరికీ రూ.10లక్షల చొప్పున స్వయం ఉపాధి కోసం యూనిట్లను ఏర్పాటు చేశారని అన్నారు. ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మహారాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్ రావు, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న, హుడా మాజీ డైరెక్టర్ వీరేషం యాదవ్, కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌కిశోర్, నర్సింగరావు, సంతోష్, ప్రభాకర్, పుదారి కన్న, రామకృష్ణ, మల్లేశ్, సాయి, జనార్దన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



లక్ష్మీ సరస్వతినగర్ కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

నేరేడ్‌మెట్, అక్టోబర్ 27: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వెంట ప్రజలంతా నడువాలని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి పర్యటించారు. ముందుగా నేరేడ్‌మెట్, ఎస్‌వీనగర్, ఇందిరానగర్, జేజేనగర్, భగత్‌సింగ్‌నగర్, కిందిబస్తీ, ఎరుకలబస్తీలలో ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొని పలువురిని బీఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఇంటింటికీ ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అభివృద్ధిని కాంక్షించే వారందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ వచ్చిన తరువాత మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని ఏ ప్రాంతానికి వెళ్లిన తాగునీటి కొరత వలస మహిళలు ఖాళీ కుండలతో గొడవలు పడేవారని, కరెంట్ కొరత కారణంగా పరిశ్రమలు కుంటుపడ్డాయని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టడం వలన తెలంగాణ ముఖ చిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు.



మల్కాజిగిరి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరినవారితో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి డివిజన్‌లో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



ఎస్‌వీ నగర్‌లో ప్రచారం చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి



జేజేనగర్‌లో పర్యటించి ప్రచారం చేస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి